సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 134

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | మంగళవారం 12 మే 2026

Published from Hyderabad, Vijayawada.


## సరిహద్దుల్లో కంచె నిర్మాణం

- బెంగాల్ నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం
- సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు అంగీకారం
- ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంపు
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం



కోల్‌కతా,మే 11(సాక్ష్యం): పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటైన నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్– బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ తొలి మంత్రివర్గ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి సువేందు అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే బంగ్లాదేశ్ వెంబడి ఉన్న సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బీఎస్ఎఫ్‌కు భూమిని బదిలీ చేశామన్నారు. మరో 45రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా మిగతా 3 లో..



## బండి కుమారుడి కేసుపై సీఎం సీరియస్

**తక్షణ విచారణకు డీజీపీని ఆదేశించిన రేవంత్**

**సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు**

హైదరాబాద్,మే11( సాక్ష్యం): కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ మిగతా 2 లో..




## సర్ ప్రక్రియపై సిఇవో సమీక్ష

**పకడ్బందీ మ్యాపింగ్ చేపట్టాలని ఆదేశం**

హైదరాబాద్,మే 11(సాక్ష్యం): భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులు , ఎన్నికల నమోదు అధికారులు తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మిగతా 2 లో..



## 13న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

**పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి**

హైదరాబాద్,మే11(సాక్ష్యం): రాష్ట్రంలో ఈనెల 13న నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకుఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాలిటెక్నిక్ మిగతా 2 లో..



# కేంద్రంతో కలిసి నడుస్తాం

**అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి**

**రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు**

**రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరాం**

రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'గుజరాత్ కు ఇచ్చినంత తెలంగాణకు కూడా ఇస్తాం. మాతో కలిసిరండి' అని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ, పార్టీల ఐడియాలజీలు వేరైనా ప్రజల సంక్షేమం కోసం 'గివ్ అండ్ టేక్' (ఇచ్చిపుచ్చుకునే) ధోరణి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విజన్ 2047, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాలను చేరుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తామని రేవంత్ చెప్పారు. ఎన్నోసార్లు కలిసినా కేంద్ర నుంచి ఆశించిన మద్దతు రాలేదని రేవంత్ అన్నారు. ప్రధాని 2 గంటల పాటు సమయం ఇస్తే తమ ప్రణాళికలను వివరిస్తామని చెప్పారు.

- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బీజేపీని ఓడించి సీఎం అయిన వ్యక్తిని నేను
- బీజేపీ అంటే.. బ్రిటీష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బీజేపీ రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బీజేపీ ఎన్నికల విధానం
- మోడీ పాలానాను భవ రాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మే11(సాక్ష్యం): రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, మిగతా 2 లో..

## వీటితో సమాజంలో పెరుగుతున్న కులవివక్ష

- కులవివక్ష రూపు మాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- విద్యారంగ అభివృద్ధి కోసమే విద్యాశాఖను పర్యవేక్షస్తున్నా
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో విద్యా వారోత్సవాలు
- ఎల్బీ స్టేడియంలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే 11(సాక్ష్యం): ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల కుల వివక్ష పెరుగుతుందని మేం గ్రహించాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన వేదికపై ఈ వారోత్సవాలను సీఎం మిగతా 3 లో..

## వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు

- కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం
- కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణ
- శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ
- కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి
- లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చ



హైదరాబాద్,మే 11(సాక్ష్యం): కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇతర రాష్ట్రాల కనీస వేతన విధానాలపై సమీక్షిస్తామని భట్టి విక్రమార్క మిగతా 3 లో..

## ఆరోగ్యశాఖలో 1919 నర్సింగ్ ఆఫీసర్ నియామకం

**నేడు నియామక పత్రాలు అందించనున్న మంత్రి దామోదర**

హైదరాబాద్,మే11(సాక్ష్యం): ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో నర్సింగ్ నియామకాలు చేపట్టింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు మంగళవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలను అందజేయనున్నారు. ఈ నియామక మిగతా 3 లో..

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

**సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ**

**మరో సహభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు**



హైదరాబాద్,మే11(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా మిగతా 3 లో..

## రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్శణకు కృషి

**పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ఆస్తకి**

**పరిశ్రమల శాఖ అధికారులతో సిఎస్ సమీక్ష**

హైదరాబాద్,మే 11(సాక్ష్యం): తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారులతో, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లతో సోమవారం డాక్టర్ మిగతా 2 లో..

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత



**రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు**

**కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్**

వరంగల్,మే11(సాక్ష్యం): లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మిగతా 2 లో..

# సంపాదకీయం

## రాజకీయ పార్టీల్లో సర్ భయాలు!

సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగి పోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్కార్డు, ఒకే పాస్పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్కార్డులను ఆధార్తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు. ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

# గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై



ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్మిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బండి కుమారుడి కేసుపై సీఎం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

సీవీ ఆనంద్ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బండి భగీరథ్పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్ను చట్టపరమైన



నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది. ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో భగీరథ్పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన పక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

# కేంద్రంతో కలిసి నడుస్తాం

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేందప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఎయిర్పోర్ట్ క్లియరెన్స్లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్ను ప్రయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఆశించిన మేరకు సహకారం లేదని చెప్పారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని మండిపడ్డారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించకుండా నిర్లక్ష్యం ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ జపం చేయకుండా బీజేపీ బతకదని విమర్శించారు. తెలంగాణలో 818 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని అన్నారు. మావోయిస్టుల లొంగుబాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చెప్పారు. గణపతి వంటి నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే వైద్య సహాయం, ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రాణాలు ఇచ్చిందని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీని చంపిన వాళ్లకు కూడా సోనియా గాంధీ క్షమాభిక్ష పెట్టారని ప్రస్తావించారు. ప్రధాని మోదీ మాట్లాడిన కొన్ని మాటలు దురదృష్టకరమని సీఎం రేవంత్రెడ్డి అభిప్రాయపడ్డారు. బంగారం కొనొద్దు, విమానాల్లో ప్రయాణం చేయొద్దని ప్రజలకు చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని సీఎం రేవంత్రెడ్డి ధ్వజమెత్తారు. విదేశాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రతిపక్షాల సూచనలు తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కేంద్రానికి సూచించారు. మోదీ అనుభవరాహిత్యం, అహంకారం వల్ల దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ను దేనికి సంబంధం లేకుండా అమలు చేయడానికి అవకాశం ఉందని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన 543 లోక్సభ సీట్లను దామాషా ప్రకారం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. 50 శాతం పెంపు అనే దానికి కూడా ఎలాంటి ఫార్ములా లేదని చెప్పుకొచ్చారు. సీట్ల పెంపకంపైనే అందరికీ అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. జమిలి ఎన్నికలు 2029లో జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్పై నమోదైన కేసు విషయంపై కూడా సీఎం స్పందించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మే 8వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదైందని, ప్రధాని మోదీ పర్యటన భద్రతా ఏర్పాట్ల కారణంగా విచారణ ఆలస్యమైందని వివరించారు. ఇప్పుడు దర్యాప్తు వేగవంతం చేశామని, సిట్ ఏర్పాటు చేశామని.. సీనియర్ మహిళా అధికారిని విచారణాధికారిగా నియమించినట్లు చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. ఎవరినీ ఇప్పటివరకు వదలిపెట్టలేదని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్పై కూడా సీఎం రేవంత్రెడ్డి విమర్శలు చేశారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఫిర్యాదు చేసిన ఆయనే తర్వాత ప్రభాకర్ రావును నీతిమంతుడని చెప్పారని గుర్తుచేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దగ్గర ఆధారాలు ఉంటే పోలీస్ కమిషనర్కు ఇవ్వొచ్చని.. మైకల ముందు స్టేట్మెంట్లు ఇవ్వడం వల్ల విచారణ జరగదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్హౌస్లో డ్రగ్స్ తీసుకుని దొరికినా తాము వదల్లేదని తెలిపారు. ఖాళీగా ఉన్నామని కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసుల డ్యూటీ చేస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. గడీలు బద్దలు కొడతానని గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారని ప్రస్తావించారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. అయినప్పటికీ తడిసిన ధాన్యాన్ని కూడా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని చెప్పారు. పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత చర్చలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు వివరణ ఇచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. యూరియా కేంద్రం ఇవ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం పంచాలని తెలిపారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశంపై ఇప్పటికే మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు సీఎం రేవంత్రెడ్డి వెల్లడించారు.

## 13న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన , వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి ఉదయం 11 గంటల నుంఇ మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56,494 మంది విద్యార్థులు, 49,945 మంది విద్యార్థినులు పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 293 పరీక్ష కేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించబోమని వివరించారు.

## సర్ ప్రక్రియపై సిఇవో సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

సి. సుదర్శన్ రెడ్డి, సోమవారం హైదరాబాద్లోని సీఈఓ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం త్వరలో ప్రకటించనున్నందున, మ్యాపింగ్ పక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరు వరకు 90 శాతం పురోగతి సాధించాలని కలెక్టర్లు, అధికారులను ఆయన ఆదేశించారు. మ్యాపింగ్ కార్యక్రమానికి సహకరించేందుకు వివిధ రెసిడెన్షియల్ అసోసియేషన్లు , గేటెడ్ కమ్యూనిటీలను కలుపుకోవాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులందరూ సంబంధిత బిఎల్వోల సంప్రదించి స్వచ్ఛందంగా మ్యాపింగ్ చేయించుకోవాలని సీఈఓ కోరారు. గేటెడ్ కమ్యూనిటీలు, స్లమ్ ప్రాంతాలను సందర్శించి, అక్కడి ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మ్యాపింగ్ పక్రియను చేపట్టాలని ఆయన సూచించారు. ఓటర్లకు మ్యాపింగ్లో సహాయం అందించేందుకు సూపర్వైజర్ స్థాయి అధికారులు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాలు, రేషన్ షాప్ డీలర్లు, ఉద్యోగ సంఘాలను కూడా ఈ మ్యాపింగ్ పక్రియలో భాగస్వామ్యం చేయాలని కోరారు. మరణించిన, వలస వెళ్లిన, శాశ్వతంగా చిరునామా మార్చుకున్న ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, విధి విధానాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే తమ నియోజకవర్గాలలోని ÷ఎఖ, ÷ఎఖ ఓటర్ల మ్యాపింగ్ను కూడా చేపట్టాలని సూచించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించేలా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ఆదేశించారు. అనధికార వ్యక్తులతో ఎటువంటి సమాచారం పంచుకోవద్దని సీఈఓ హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇళ్లను లేదా ఓటర్లను గుర్తించడంలో మాత్రమే బిఎల్వోల సహాయం తీసుకోవాలని ఆయన చెప్పారు. తప్పుగా జరిగిన మ్యాపింగ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని తక్షణమే సరిచేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో ముద్రిత, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్లను కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, నోడల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, సాంకేతిక సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్శణకు కృషి

మొదటిపేజీ తరువాయి..

బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలశాఖపై ఆయన సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆస్తకి చూపుతున్నారని, ఆ దిశలో పరిశ్రమలశాఖ అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎం.ఒ.యు.లతోపాటు పెట్టుబడి దారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సిఎస్ తెలిపారు. భారీ పెట్టుబడులతో పాటు స్థానిక యువతకు అధిక స్థాయిలో ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫార్మా రంగం, చేనేత ఉత్పత్తులు, టెక్స్టైల్ పార్కులు, ఐటి పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రైపోర్టులు సంబంధిత రంగాల్లో పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారని, తెలంగాణ రైజింగ్ -2047 విజన్ కు వారు ఆకర్షితులవుతున్నందున అధికార యంత్రాంగం కూడా తగు కార్యాచరణ ప్రణాళికతో వారిని ప్రోత్సహించాలన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తదితర ఐటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని అధికారులు తెలిపారు.


## వాస్తవ అవసరాలకు తగ్గట్టే
# వేతనాలు



మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కమిటీ సభ్యులు తెలిపారు. కేవలం అంకెల్లో కాదని.. వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు ఉండాలని చెప్పుకొచ్చారు. దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్నివర్గాల అభిప్రాయాలతో త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సరిహద్దుల్లో కంచె నిర్మాణం



మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన 'ఆయుష్మాన్ భారత్' పథకంతో పాటు ఇతర పథకాలనూ రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

బెంగాల్లో తాము అమలు చేయనున్న అనేక సంక్షేమ పథకాలను సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వెల్లడించింది. అందులో జూన్ 1నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ల్పించనున్నట్లు ప్రకటించింది. దీనివల్ల ప్రజా రవాణాపై ఆధారపడే లక్షలాదిమంది మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రయోజనం పొందుతారని అధికారులు పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. జూన్ 1నుంచి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభమైనప్పటికీ.. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న సామాజిక సంక్షేమ పథకాలూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్లు పొడిగించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఇతర పథకాలనూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చినట్లుగా.. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్లు పొడిగించే ప్రతిపాదనకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని సువేందు పేర్కొన్నారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన జూన్ 2025 జనగణన సర్క్యులర్‌ను గత ప్రభుత్వం విస్మరించిందని.. దానిని తక్షణమే అమలు చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.

## వీటితో సమాజంలో పెరుగుతున్న
# కులవివక్ష

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఈ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అప్పటి నుంచి కొన్ని దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించాం. పేద బడుగు బలహీన వర్గాలకు సైతం నాణ్యమైన విద్యను అందించడం మా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుంది. మేం అధికారంలోకి రాగానే 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించాం. వివాదాలకు తావులేకుండా 36వేల మంది టీచర్లను బదిలీ చేశాం అని వివరించారు. రాష్ట్రంలోని 27వేల పాఠశాలల్లో 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో విద్యార్థి, టీచర్ నిష్పత్తి 17:1గా ఉంది. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలి. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలి. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15 శాతానికి పెంచుతాం. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించాం. అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి.. ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణలో అమలు చేస్తాం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నాం. మధ్యాహ్న భోజనంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించాం. ఈ పథకాన్ని కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాం. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నాం. టెన్ ప్లస్ టూ విధానం లేకపోవడం వల్లే పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా రూ. 1,011 కోట్లతో క్యూర్ ప్రాంతంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. విద్యాశాఖ స్టాల్స్ ను సందర్శించిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. 'తెలంగాణ సమాజం బలోపేతం కావాలంటే విద్య, వైద్యం అందరికీ సమానంగా అందాలి.

అందుకే విద్యాశాఖను వేరే ఎవరికీ ఇవ్వకుండా నేనే నా దగ్గర పెట్టుకున్నాను. సమీక్షల సమయంలో నన్ను సీఎంగా కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూడండి. తండాలు, గూడాలు, మారుమూల గ్రామాల్లోని పేద బిడ్డలకు అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని ఆయన స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ లోపల ఉన్న విద్యా సంస్థల అభివృద్ధి కోసం రూ. 1,700 కోట్లతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యపై తమకున్న చిత్తశుద్ధిని చాటుతూ, కేవలం 60 రోజుల్లోనే 11,000 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. దాదాపు 22 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఎంతో క్లిష్టమైన 36 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఈ విజయాలను నీతి ఆయోగ్ సైతం అభినందించిందని ఆయన గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో 12 వేల ప్రైవేట్ స్కూళ్లలో



38 లక్షల మంది ఉంటే, 27 వేల ప్రభుత్వ స్కూళ్లలో 19 లక్షల మంది చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న గొప్పతనం ఏమిటి? ప్రభుత్వ స్కూళ్లలో లోపం ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అందుకే మేము ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ప్రవేశపెడుతున్నాం' అని ముఖ్యమంత్రి ప్రకటించారు. బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన 8 శాతం నిధులను క్రమంగా 15 శాతానికి పెంచుతామన్నారు. 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని, ఇక్కడ చదువుకున్న పేద బిడ్డలు గర్వంగా తమ పాఠశాల పేరు చెప్పుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచినట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాలు, రాగిజావతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తామని, కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. అలాగే రూ. 1,000 కోట్లతో ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఈ వస్తువుల నాణ్యతను తానే స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. 'విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసే కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాదు.. వారిని బొక్కలో తోయించే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచుతూ, వారికి ఒకటో తారీఖునే జీతాలు అందజేస్తున్నామని సీఎం చెప్పారు. 'టీచర్లకు ఇది కేవలం ఉద్యోగం కాదు.. అదొక బాధ్యత. 19 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. పేద తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు ఒక గంట అదనంగా పనిచేయాలి' అని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావని, అవి అభివృద్ధి వేదికలని చాటిచెప్పేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

మొదటిపేజీ తరువాయి..

హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని



పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.

# ఆరోగ్యశాఖలో 1919 నర్సింగ్ ఆఫీసర్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

పత్రాల పంపిణీ కార్యక్రమం ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో మంగలశారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీసంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. వీరితో పాటు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నర్సింగ్ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయి. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు. ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్యసేవలు మరింత బలోపేతం అవుతాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలను విస్తరించేందుకు కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు ఉపయోగపడనున్నారని పేర్కొన్నారు.

# మీ కొడుకు లైంగిక దాడి చేస్తే క్షమించవద్దు
## సంచలనంగా సునీతా కృష్ణన్ పోస్ట్

హైదరాబాద్,మే11(సాక్ష్యం): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ ఓ బాలికపై లైంగికదాడి యత్నానికి పాల్పడిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెతిస్తున్నసంగతి తెలిసిందే. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. మరోవైపు ఈ కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను కూడా ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత, సంఘసేవకురాలు సునీతా కృష్ణన్ తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ ట్వీట్ చేశారు. 'తల్లిదండ్రులందరినీ అభ్యర్థిస్తున్నా.. ఒక వేళ మీ కొడుకు లైంగిక దాడులు చేస్తే అతన్ని కాపాడే ప్రయత్నం చేయకండి. ఇలాంటి తప్పులు చేస్తే శిక్ష అనుభవించక తప్పదని వారికి తెలిసేలా చేయడం వల్ల సమాజానికి మీరు గొప్ప సేవ చేసినవారవుతారని' సునీతాకృష్ణన్ ట్వీట్ చేశారు.

**ఇన్వెంట్ అస్సెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్**
invent
నమోదిత కార్యాలయం: బఖ్తవార్, స్యూట్ 'బి', గ్రౌండ్ ఫ్లోర్, బ్యాక్‌బే రెక్లమేషన్ స్కీమ్, బ్లాక్ 3, 229, నారిమన్ పాయింట్, ముంబై - 400021.

**స్వాధీనత ప్రకటన (రూల్ -8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ నమోదిత అసైన్‌మెంట్ ఒప్పందం తేది 29.12.2025 ప్రకారం అల్టమ్ ద్వారా **ఇన్వెంట్ అస్సెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇకమీదట **"ఇన్వెంట్"గా** రెఫర్ చేయబడును) వారి అధీకృత అధికారి ఈ దిగువ సంతకందారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) దిగువ పట్టికలో తెలిపిన మొత్తమును నిర్ణీత గడువులోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) నిర్దేశిత గడువులోని బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ పట్టికలో వివరించిన సెక్యూర్డ్ ఆస్తి (లు) దిగువ సంతకముదారుచే **లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ వెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి ఇన్వెంట్ ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు)/సెక్యూర్డ్ డెటార్(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తి(లు)లను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత వివరాలు | ఎన్‌పిఏ తేదీ & రావలసిన బకాయి మొత్తం | 13(2) తేదీ & స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1. | నారా శ్రీనివాస్ (రుణగ్రహీత), నారా ధరణి (సహ-దరఖాస్తుదారు) - ఖాతా నెం. S158202000002 | 29/12/2025 08-మే-2026 నాటికి రూ. 10,41,927/- | 31-డిసెంబర్-2025 08-మే-2026 |

**ఆస్తి వివరణ:** జెడ్.పి. మెదక్-సంగారెడ్డి, ఎంపిపి ములుగు, సింగన్నగూడ గ్రామపంచాయతీ, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్-సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గజ్వేల్, సిద్దిపేట జిల్లా, ములుగు మం॥, సంగన్నగూడ గ్రా॥ వద్ద అసెస్‌మెంట్ నెం. 320657300454తో మొత్తం 165 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమి మరియు 594 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్‌తో ఇంటి నెం. 1-19/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్. నర్సింగ రావు కు చెందిన ఇల్లు, పడమర: ఎన్. శేఖర్‌కు చెందిన ఇల్లు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు.

తేది: 12-05-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ ఇన్వెంట్ అస్సెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం. 305, 3వ అంతస్తు, వింగ్ 2/ఇ, కార్పొరేట్ అవెన్యూ, అంధేరీ-ఘట్కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (తూర్పు), ముంబయి-400093
NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8 (1) మరియు (2))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్), 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 3)తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)లను కోరడమైనది.
కాని రుణగ్రహీత(లు) బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ NHFL యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని ఒక్కొక్క ఆస్తి ఏదురుగా తెలిపిన తేదిన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిపై ఇతర చార్జీలకు సంబంధించి NHFL వారి చార్జ్‌కు లోబడి ఉండును.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరములు | మొత్తం & డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత తేది | స్వాధీనత స్థితి |
|---|---|---|---|---|
| LNKURLAP-07240046160 | 1. రామకృష్ణ హరిజన (రుణగ్రహీత) 2. సువర్ణ బండార్ (సహ-రుణగ్రహీత) | రూ. 6,28,197/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట తొంభై ఏడు మాత్రమే) తేది: 13-ఫిబ్రవరి-2026 | 08-మే-2026 | లాంఛనప్రాయ స్వాధీనత |

**ఆస్తి వివరణ:** మహబూబ్‌నగర్ జిల్లా-509152, జోగులాంబ గద్వాల్, అలంపూర్ మం॥, ఊటుకూర్ గ్రా॥ వద్ద ఉన్న 156.22 చ॥గ॥లు లేదా 1406 చ॥అ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 1-91/1 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సి సి రోడ్డు, దక్షిణం: నరసింహులు ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రమేష్ ఇల్లు.

తేది: 12-05-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తెలంగాణ నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
ఇంటి నెం: 15-12-14 (కొత్తది), పాత ఇంటి నెం. 6-2-14, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 10 మరియు 11, సర్వే నెం. 264 మరియు 265, శ్రీ కృష్ణ నగర్, ఖానాపురం హవేలి, మిఠాయి పొట్లం వీధి ప్రక్కన, ఖమ్మం-507002. ఫోన్: 08742-298955, సెల్ నెం. 7625079213, ఇ-మెయిల్: khammam@canfinhomes.com, వెబ్‌సైట్: www.canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సదరు చట్టము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు **తేది: 03-03-2026**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు: శ్రీ ఆరెందెల రమేష్, తండ్రి బ్రహ్మాచారి, వృత్తి: వ్యాపారం, సహ-రుణగ్రహీత: శ్రీ ఆరెందల రాజు, తండ్రి బ్రహ్మాచారి, వృత్తి: వ్యాపారం మరియు శ్రీమతి ఆరెందెల సౌందర్య, భర్త బ్రహ్మాచారి** లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 30,39,644/- (రూపాయలు ముప్పై లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల నలభై నాలుగు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 11 మే, 2026న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం **రూ. 30,39,644/- (రూపాయలు ముప్పై లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల నలభై నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించను.

**స్థిరాస్తి వివరణ**
ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మం॥, వెంకటగిరి జిపి, గుడిమల్ల రెవెన్యూ, మహాలక్ష్మి టౌన్ షిప్ వద్ద సర్వే నెం. 335యు మరియు 336ఎ/1లో 116-66 చ॥గ॥లు, దానికి సమానమైన 97-54 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 61 భాగములో సగం పూర్తైన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల ఖాళీ స్థలం, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 60 మరియు 61, **దక్షిణం:** ప్లాట్ నెం. 62.

తేది: 11-05-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
ఇంటి నెం: 15-12-14 (కొత్తది), పాత ఇంటి నెం. 6-2-14, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 10 మరియు 11, సర్వే నెం. 264 మరియు 265, శ్రీ కృష్ణ నగర్, ఖానాపురం హవేలి, మిఠాయి పొట్లం వీధి ప్రక్కన, ఖమ్మం-507002. ఫోన్: 08742-298955, సెల్ నెం. 7625079213, ఇ-మెయిల్: khammam@canfinhomes.com, వెబ్‌సైట్: www.canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సదరు చట్టము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు

**(1) తేది: 04-02-2026**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు శ్రీ భూక్య వినోద్, తండ్రి భూక్య జేతు, శ్రీమతి భూక్య సోనియా, భర్త భూక్య వినోద్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 28,50,394/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల యాభై వేల మూడు వందల తొంభై నాలుగు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 05 మే, 2026న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం **రూ. 27,26,554/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల యాభై నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించను.

**స్థిరాస్తి వివరణ**
సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మున్సిపాలిటీ, బెచిరాగ్ మాధారం రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 68 మరియు ప్లాట్ నెం. 14 ఉత్తర భాగములో తిరుమలానగర్ వద్ద ఉన్న 165-00 చ॥గ॥లు దానికి సమానమైన 137-96 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ భవనము ఇంటి నెం. 1-7-207/2/4/ఇ/4/డి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 15, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వి. శ్రీనివాస రెడ్డి యొక్క ప్లాట్ నెం. 14 దక్షిణ భాగము.

**(2) తేది: 03-03-2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు: శ్రీ ధరావతు రాజు, తండ్రి ధరావతు హతి రామంద్, శ్రీమతి ధరావతు రోజ, భర్త ధరావతు రాజు** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 22,50,718/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై వేల ఏడు వందల పద్దెనిమిది మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 11 మే, 2026న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం **రూ. 21,27,577/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఏడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించను.

**స్థిరాస్తి వివరణ**
సూర్యాపేట జిల్లా, చివేమ్ల మం॥, సూర్యాపేట సిటీ, బేబేగూడెం, బిబిగూడెం రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 130/Am/3/2/1 & 130/Am/3/2/2 లలో 242-00 చ॥గ॥లు దానికి సమానమైన 202-33 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 7-99/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ధరావతు రాజు యొక్క భూమి, **పడమర:** ధరావతు రాము యొక్క ఇల్లు, **ఉత్తరం:** 12 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** నాగేంద్ర బాబు యొక్క భూమి.

**(3) తేది: 31-05-2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు: శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రహీమ్, తండ్రి ఎండి అబ్దుల్ నబీ మరియు శ్రీమతి సలేహా బేగం, భర్త మొహమ్మద్ అబ్దుల్ రహీం** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 30,95,709/- (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల తొమ్మిది మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 05 మే, 2026న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం **రూ. 29,82,595/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల తొంభై ఐదు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించను.

**స్థిరాస్తి వివరణ**
సూర్యాపేట జిల్లా, సూర్యాపేట, కొత్తగూడెం బజారు వద్ద 138 చ॥గ॥లు దానికి సమానమైన 115-52 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-4-59 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎండి ఖాజ గౌసుద్దీన్ యొక్క ఇల్లు, **పడమర:** నవాబ్ సాహెబ్ యొక్క ఇల్లు, **ఉత్తరం:** ఎస్‌డి. ఫసిమొద్దిన్ యొక్క ఇల్లు, **దక్షిణం:** 15 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 05-05-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## మహానాడుకు చురుకుగా ఏర్పాట్లు

**నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ**

నెల్లూరు,మే11: ఈనెలాఖరులో ప్రారంభమయ్యే పార్టీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం జరగనున్న కిసాన్ సేజ్ ప్రాంతాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పరిశీలించారు. సభాప్రాంగణం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో కీలక తీర్మానాలు చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు. 'మహానాడు సుపరిపాలనకు దోహదపడే విధంగా నిర్వహించాలి. తొలి రెండు రోజులు పార్టీ డెలిగేట్స్‌తో, మూడో రోజు బహిరంగ సభగా జరగనుంది. బహిరంగ సభకు 7 లక్షల మందికి పైగా ప్రజలు రాబోతారని అంచనా. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. కమిటీల ప్రతినిధుల సమావేశంలో బాధ్యతలపై దిశా నిర్దేశర చేస్తాం. మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తాం' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ..'సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించాం. మహానాడుకు సుమారు 6 వేల బస్సులు రావచ్చని అంచనా. పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. తెలుగు ప్రజల పండగ అయిన మహానాడును నిర్వహించే తొలి అవకాశం నెల్లూరు జిల్లాకు దక్కింది' అన్నారు. 'రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలంతా 26న మహానాడు ప్రాంగణానికి రానున్నారు. కమిటీల బాధ్యతలపై నిర్ణయాలు తీసుకుంటారు. కార్యకర్తలు ఈ మహానాడును ఇంటి కార్యక్రమంలా భావించి సమర్పణతో పనిచేయాలి' టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. కిసాన్ సేజ్‌లో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లా పార్టీ నేతలందరూ తెలుగు పండగ విజయవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు.

## కాకినాడలో కానిస్టేబుల్ దారుణ హత్య

కాకినాడ,మే 11: కానిస్టేబుల్ దారుణ హత్యకు గురైన ఘటన కాకినాడలో చోటు చేసుకుంది. గాంధీనగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఏపీఎస్పీ కానిస్టేబుల్ నాగేశ్వరరావు ప్రాణాలు విడిచారు. ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కానిస్టేబుల్‌పై మద్యంమత్తులోని యువకులు దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న క్లూస్ టీమ్ చేరుకుని విచారణ చేపట్టింది.

## ప్రార్థనా స్థలాల్లో లౌడ్ స్పీకర్ల గోల

డిజిపికి లేఖ రాసిన డిప్యూటీ స్పీకర్

అమరావతి,మే 11:
ప్రార్థనా స్థలాల్లో అనధికార లౌడ్‌స్పీకర్లపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకి రఘురామ సోమవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. శబ్దకాలుష్య నియంత్రణ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రార్థనా స్థలాల్లో అధిక శబ్దంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లౌడ్‌స్పీకర్లతో విద్యార్థులు, వృద్ధులు, రోగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని రఘురామ వ్యాఖ్యానించారు. ఏడాదిలో గరిష్ఠంగా 15 రోజులు మాత్రమే లౌడ్‌స్పీకర్లకు అనుమతి ఉందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై బీఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ న్యూసెన్స్ సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనధికార సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉందని స్పష్టం చేశారు. నివాస ప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా నిబంధనలు అమలు చేయాలని రఘురామ కోరారు.

## పిడుగులతో వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ

అమరావతి,మే 11:
అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఉత్తర శ్రీలంక తీరానికి ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో రానున్న 48 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు, రైతులు, పశుకాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రకారం ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో మంగళవారం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా తీరప్రాంత జిల్లాలతో పాటు రాయలసీమలో కూడా వాతావరణ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిడుగుల సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని హెచ్చరించారు. ఉరుముల శబ్దాలు వినిపించిన వెంటనే సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించింది.

అలాగే పాత భవనాలు, భారీ హోర్డింగ్స్ సమీపంలో నిలబడకూడదని అధికారులు హెచ్చరించారు. చెట్ల కింద ఆశ్రయం పొందడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు పొలాల్లో పనిచేస్తున్న సమయంలో ఉరుముల శబ్దాలు వినిపిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్ష సూచనలతో పాటు కొన్ని ప్రాంతాల్లో తీవ్ర ఉష్ణోగ్రతలు కూడా నమోదవుతున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం ప్రాంతాల్లో వడగాలుల హెచ్చరిక జారీ చేశారు. జికే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు, చింతూరు, కూనవరం మండలాల్లో హీట్ అలర్ట్ అమల్లో ఉందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయవాడ తూర్పులో అత్యధికంగా 42.3÷బిఅ నమోదు, కుక్కునూరు, కూనవరం ల 42.1÷బిఅ, మంత్రాలయంలో 41.5÷బిఅ, కొప్పెరపాడులో 41.4÷బిఅ, కడపలో 41.3÷బిఅ, తాడేపల్లిలో 41.2÷బిఅ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ పరిస్థితుల్లో మధ్యాహ్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాలులు, పిడుగుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పశువులను చెట్ల కింద కట్టేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. వ్యవసాయ పనులను ఉదయం లేదా సాయంత్రం సమయంలో చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. తగినంత నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా ఉండడం అవసరమని తెలిపారు.

# గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేయండి

### పోలవరం పెండింగ్ అంశాలను పరిష్కరించండి
### తొలిదశ నిర్మాణాలను పూర్తి చేయడానికి సహకరించండి
### కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ,మే11:
పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను




పరిష్కరించాలని కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. 2027 గోదావరి పుష్కరాల్లోపు ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీలో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అలాగే, పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీకి సంబంధించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ క్రమంలోనే సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే తాను స్వయంగా ఐదుసార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2026 ఏప్రిల్ 2వ తేదీ నాటికి కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, గ్యాప్ 1, గ్యాప్ 2లలో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగు తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్ లో ఉందనే కారణంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించు కోవాలని కేంద్ర జలశక్తి మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్లు వివరించారు. ప్రస్తుతం కుడి కాలువ 95 శాతం మేర.. ఎడమ కాలువ పనులు 78 శాతం మేర పూర్తి అయ్యాయని తెలిపారు. కాలువల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీయింబర్స్ చేయాలని జలశక్తి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు సంబంధించి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి సించాయి యోజన కింద ఏపీలోని వివిధ పథకాల పునరుద్ధరణ, ఆధునికీకరణకు నిధులు మంజూరు కోరుతూ లేఖ ఇచ్చారు. హర్ ఖేత్ కో పానీ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల మరమ్మతులు, పునరుద్ధరణ ,ఆధునికీకరణ, కాలువల పూడిక తీత, గట్ల బలోపేతం లాంటి పనులు చేయాల్సి ఉందన్నారు. ఏపీ వ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణ కోసం రూ.285 కోట్ల నిధులను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ ఆలమట్టి ఎత్తు పెంచే అంశంపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయొద్దని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 519.60 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని.. ఎలాంటి సాంకేతిక, పాలనా పరమైన అనుమతులు మంజూరు చేయొద్దని సీఎం చంద్రబాబు సూచించారు. అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ ఫేజ్-ఎఎఎ కింద భూసేకరణ ఇతర సన్నాహక పనులు చేయకుండా కర్ణాటకను ఆదేశించాలని, సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ యథాతథ స్థితిని కొనసాగించాలని కోరారు. రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల దాహార్తిని తీర్చే పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలలను మళ్లించేలా పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నట్లు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. ఏపీ నీటి అవసరాలకు అనుగుణంగా 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనికి అవసరమైన భూసేకరణ కోసం ఒడిశాను ఆదేశించాల్సిందిగా జలశక్తి శాఖ మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు.

# పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

**పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు**
**ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం**
**అందరం కూడా దానిని అనుసరిస్తే మంచిది**
**సవాళ్లను అధిగమించే సమయం ఇదే**
**సిఐఐ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు**

న్యూఢిల్లీ,మే11:
పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.
వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి.
ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర




ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఏకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి. ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశా. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ నేతృత్వం ఉండటం మన అదృష్టం. దేశంలో స్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోంది. గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు.

## కాజా టోల్‌గేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

**చిన్న కాకాని వద్ద ఇంటర్ ఛేంజ్ లేక సమస్యలు**
**పలు రోడ్ల నిర్మాణాలపై గడ్కరీకి పెమ్మసాని వినతి**
**రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ కొత్త రైల్వే లైన్**
**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన ఎంపి లావు**

న్యూఢిల్లీ,మే11: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. గుంటూరు - విజయవాడ జాతీయ రహదారి సమన్వయం చేస్తూ కాజా టోల్‌గేట్ సమీపాన నిర్మించిన వెస్ట్ బైపాస్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. విజయవాడ వెస్ట్ బైపాస్ ఎన్‌హెచ్ - 16తో కలిసే చిన్నకాకాని జంక్షన్ వద్ద ప్రస్తుతం గ్రేడ్ సెపరేటెడ్ ఇంటర్‌చేంజ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పెమ్మసాని వివరించారు. విజయవాడ వైపు వెళ్లే వాహనాలు హైల్యాండ్ ఫ్లై ఓవర్ కింద ఉన్న రెండు లైన్ల సర్వీస్ రోడ్, యూటర్న్ ద్వారా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడం, లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. పల్నాడు అభివృద్ధికి సంబంధించి కీలక రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు. పిడుగురాళ్ల - సావల్యపురం నుంచి రామాయపట్నం పోర్టుకు రైల్వేలైన్ నిర్మించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రామాయపట్నం పోర్టు కనెక్టివిటీతో పల్నాడులో పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నిలపాలని విజ్ఞపి చేశారు. లింగంపల్లి -విజయవాడ ఎక్స్‌ప్రెస్ (12796) హాల్టింగ్ కోసం కేంద్రమంత్రికి ఎంపీ వినతిపత్రం అందజేశారు. విజయవాడ - బెంగళూరు మధ్య కొత్తగా వందేభారత్ రైలును ప్రారంభించాలని కోరారు. విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, వ్యాపారుల సౌకర్యార్థం హైస్పీడ్ కనెక్టివిటీ అవసరమని తెలిపారు. పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ.. కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. సోమవారం కేంద్రమంత్రిని ఆయన కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. ఓడరేవుకు రైలు మార్గాన్ని కలపడం



ద్వారా.. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన పెరుగుతుందని వివరించారు. సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయం, లాజిస్టిక్స్ రంగాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సికింద్రాబాద్- తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం, సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో స్టాపులు ఇవ్వాలని కోరారు. పల్నాడు నుంచి వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు ప్రస్తుతం ప్రధాన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్, బెంగళూరు మధ్య విద్యార్థులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, కుటుంబాల రాకపోకలు పెరుగుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని.. విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రమంత్రిని ఎంపీ కోరారు. ప్రతిపాదిత ఈ సర్వీసు ప్రయాణ సమయాన్ని తగ్గించి, రెండు ప్రాంతాల మధ్య హై-స్పీడ్ రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. తన ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభ్యర్థనలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఎంపీ లావు ప్రతిపాదనలపై సానుకూలంగా రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. పల్నాడు ప్రాంత రైల్వే సమస్యల పరిష్కారానికి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, సాక్ష్యం న్యూస్

యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని



శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులుకుంకుమార్చనజరిపారు.ఉదయం శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నాల్గవ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ★తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన దుబాకి స్వప్న, రాములు సరస్వతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆప్యాయంగా





అభినందించి, పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## దస్తగిరి హత్య కేసులో ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయిన నిత్యానందరెడ్డి

కడప,మే11: వైసీపీ నేత, కడప మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లొంగిపోయారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య కేసులో నిత్యానంద రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు. గత 20 రోజులుగా వైసీపీ నేత కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో పోలీసులు గాలిస్తున్నారు. ఎట్టకేలకు సోమవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో పోలీసుల ఎదుట నిత్యానంద రెడ్డి లొంగిపోయారు. కొద్దిరోజుల క్రితం కడపలో వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి దారుణ హత్యకు గురయ్యారు. హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు దాదాపు 11 మందిని అరెస్ట్ చేశారు. నిత్యానంద రెడ్డి చెప్పడం వల్లే దస్తగిరిని చంపినట్లు నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో ఈ కేసులో నిత్యానంద రెడ్డిని ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నిత్యానంద రెడ్డి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. నిత్యానందరెడ్డి నివాసంలో సోదాలు జరిపిన పోలీసులు.. విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పిటిసి

యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్:

ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాజపేట మండల మాజీ జెడ్పిటిసి, రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడిగె



పెంటయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందించి అభినందించారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆ ఇద్దరు విద్యార్థులకు మాజీ జెడ్పిటిసి బుడిగె పెంటయ్య గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను అభినందిస్తున్నామని అన్నారు. సాధారణ పేద మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన ఈ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచారని అభినందించారు. ఇంకా వారికి ఎవరైనా అవసరాలు ఉంటే తాను కూడా వారికి ఉన్నత చదువుల కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహించిన మాజీ జడ్పిటిసి బుడిగే పెంటయ్య గౌడ్ ను అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో సత్కరించి మాజీ జడ్పిటిసి బుడిగ పెంటయ్య గౌడ్ అందించిన నగదు ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతిభ గల ఈ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు సహకారాన్ని అందజేశామని అన్నారు. ప్రతిపల విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు సహాయాన్ని అందించిన మాజీ జడ్పిటిసి బుడిగే పెంటయ్య గౌడ్ ను స్థానికులు, గ్రామస్తులు అభినందించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మార్కండేయ స్వామి ఆలయాన్ని సందర్శించి చారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని





గ్రామంలో మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి కార్యక్రమాలకు తోడ్పాటుగా మహిళా సంఘం భవన నిర్మాణానికి ★తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ★ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.తదుపరి రాజపేట మండలం రఘునాథపురం పరిశీలించి, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దేవాలయాలు కేంద్రబిందువులుగా నిలుస్తాయని అన్నారు. ఆ తర్వాత చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తోందని చెప్పారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, చిన్న గౌరాయపల్లి పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

### జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ
### ఎపిని కరువునుంచి రక్షించడంలో పోలవరం కీలకం
### కేంద్రమంత్రితో భేటీ అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల

న్యూఢిల్లీ,మే11: పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. ఏపీని కరవు




రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశిరచిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్ అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు.

భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కలెక్టర్లతో గ్రౌండ్ వాటర్ సమస్యలపై సమీక్ష నిర్వహించారన్నారు. దేశంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ (ఓఅంఅ) మోడల్ సిస్టమ్‌ను విజయనగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్మాణంపై సుప్రీం కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలపై చర్చించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## తక్కువ ఖర్చుతోనే తమ ఆస్తులకు ప్రభుత్వ గుర్తింపు

### చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మే 11 (సాక్ష్యం )

రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ( ఎల్ఆర్ఎస్) ప్రక్రియపై అత్యంత కీలకమైన ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుందని, ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% భారీ రాయితీ గడువు 31జూలై వరకు



పొడగించిందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. పట్టణ ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం ప్రకటించిన ఈ అవకాశాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనధికార లేఅవుట్ లో ప్లాట్లు కలిగిన వారు ఈ వెసులుబాటును ఉపయోగించుకుని, తక్కువ ఖర్చుతోనే తమ ఆస్తులకు ప్రభుత్వ గుర్తింపు,చట్టబద్ధత కల్పించుకోవచ్చని సూచించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణ అభివృద్ధి శాఖ జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం. 131 ప్రకారం ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు మరియు ఇతర ఛార్జీలపై 25 శాతం రాయితీని ప్రకటించిందని పేర్కొన్నారు.ఈ రాయితీ సౌకర్యం 2026 మే 1 నుండి జూలై 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.చౌటుప్పల్ పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ఈ అద్భుత అవకాశాన్ని చేజార్చుకోకుండా, నిర్ణీత గడువులోపు ఫీజులు చెల్లించి మీ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

## నాలాపై చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే అధికారులు తొలగించాలి

### – తూప్రాన్ పేట్ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్

చౌటుప్పల్ మే 11 (సాక్ష్యం ):

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ జాతీయ రహదారి పక్కన 125 సర్వే నెంబర్ గల నాలా ను కొంతమంది కబ్జా చేసి నాలాపై నిర్మాణం చేపడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి అట్టి నిర్మాణాన్ని తొలగించాలని తూప్రాన్ పేట్ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం అధికా



రులను డిమాండ్ చేశారు. సోమవారం అక్రమంగా నాలాపై నిర్మిస్తున్న నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని భువనగిరిలో ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ కు గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో సర్వేనెంబర్ 125 లో గ్రామపంచాయతీ కాలువ ఉన్నది. అట్టి స్థలాన్ని హైదరాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో గతంలో 2024వ సంవత్సరంలో ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అప్పుడు ఉన్న సంబంధిత అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి సిఫార్సు చేయగా వారు వచ్చి సర్వే చేసి ఎలాంటి రిపోర్టు ఇవ్వలేదని అన్నారు. దీనిని అదునుగా తీసుకొని మరల ఇప్పుడు ఆ నాలాపై అదే హైదరాబాద్ కు చెందిన వారు పునర్నిర్మాణం చేస్తున్నారని వెంటనే అట్టి నిర్మాణాన్ని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. కావున దయచేసి దీనికి సంబంధించిన అధికారులు త్వరగా రిపోర్ట్ ఇచ్చి అట్టి నాలాను తవ్వి దానిని పునరుద్ధరణలోకి తీసుకురావాల్సిందిగా అధికారులను వేడుకున్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వారితోపాటు ఉపసర్పంచ్ ముద్దం రమేష్, వార్డు మెంబర్లు బొజ్జ స్వామి, పోచమోని పవన్ కుమార్, బక్కతట్ల శ్రీకాంత్, ఏర్పుల శ్రీశైలం, గ్రామ ప్రజలు వరుకూరి యాదయ్య ,నార్లకొండ మల్లేశం, ఎర్ర శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## లంచం మేసిన కేసులో కార్యదర్శి పట్టివేత

సిద్దిపేటమే11(సాక్ష్యం): లంచిం మేసిన మరో ప్రభుత్వ ఉద్యోగిని ఎసిబి పట్టుకుంది. బాధితుడి ప్లాట్‌లో నుంచి వెళ్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ ను తొలగించేందుకు లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజాగౌడ్ రూ.10 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మధ్యవర్తిగా ఉన్న సర్పంచ్ భర్త గొల్లపల్లి ఆంజనేయులును సైతం పట్టుకుని కేసు నమోదు చేశారు.

## పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

### తొలి మూడు ఫలితాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంస
### ఒక్కొక్కరికి 5వేల చొప్పున నగదు అందించిన గద్దె దంపతులు

విజయవాడ,మే11:

పదో తరగతిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు సత్కరించారు. నలభై మంది విద్యార్థులను సత్కరించి, ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు, సంపద యువతే అని కూటమి ప్రభుత్వం బలంగా నమ్ముతోందన్నారు. మంత్రి లోకేశ్ తన విద్య అనుభవాన్ని ఉపయోగించి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించారని కొనియాడారు. రౌడీయిజం, మాఫియా, హింస ఉన్న ప్రాంతాలు,



దేశాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రప్పా రప్పా అంటూ యువత జీవితాలని నాశనం చేసే పార్టీకి శాశ్వతంగా చరమగీతం పాడాలన్నారు. అటువంటి వాతావరణానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీని అందించారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం అనేది కేవలం వ్యక్తి కోసం కాదని.. అది రాబోయే తరాల పిల్లల భవిష్యత్తు కోసమని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. అమరావతి నగరం ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి ఉపాధి కల్పించే నగరంగా మారబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం తన అజెండాలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ సిఫార్సులు, లంచాలకు తావులేకుండా, ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగానే టీచర్లను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. బదిలీల విషయంలో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఎక్కడా ఆపవద్దని... ఫీజుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడించారు. మరి కొంతమందికి స్ఫూర్తిని కలిగిస్తూ దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సత్కారం చేశారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతి ఒక్కరితో పాటు, ఉపాధ్యాయుల ను సన్మానించారన్నారు. విద్యకు ఉన్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు కాబట్టే డీఎస్సీలో మొట్టమొదటగా 16 వేల మంది టీచర్లను అపాయింట్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ మీదనే చేశారన్నారు. విద్యలో ఎన్నో సంస్కరణలను మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. 100 రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరినీ ఆ ఎ÷–లాన్‌లోకి తీసుకువెళ్లి మంచి ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. నేడు ప్రభుత్వ బడుల నుంచి వచ్చిన పిల్లలను పేపర్‌లో చూడటం పట్ల రాష్ట్ర ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అనురాధ అన్నారు. మరికొంత మంది విద్యార్థులకు, ఎంతో మంది తల్లిదండ్రులకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం ఇది అని చెప్పుకొచ్చారు. సమిష్టి కృషి, చంద్రబాబు ముందడుగు, లోకేశ్ సంస్కరణలు, ఉపాధ్యాయులు దాన్ని అనుసరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

## డల్లాస్‌లో జరుగనున్న బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఆహ్వానం



కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్ ఆనంద్ దేశి తదితరులు

**హైదరాబాద్, మే 11, ( సాక్ష్యం న్యూస్ ):** డి టాబ్స్ ఆర్గనైజేషన్ డల్లాస్ తెలుగు అలైబలై సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్ ఆనంద్ దేశి సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాదులోని ఆయన నివాసంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముఠా జై సింహ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డల్లాస్ లో ఆగస్టు నెలలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను కెటిఆర్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ ఆనంద్ దేశి కి కేటీఆర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆగస్టులో జరిగే బోనాల ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఆనంద్ దేశి మాట్లాడుతూ... హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ కు చెందిన తాను డల్లాస్ లో నివసిస్తూ 2025లో డి టాబ్స్ ఆర్గనైజేషన్ డల్లాస్ తెలుగు అలాయ్ బలాయ్ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘాన్ని 2025లోనే కేటీఆర్ లాంచ్ చేశారన్నారు. ఈ సంవత్సరం ఆగస్టులో బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కేటీఆర్ ను ఆహ్వానించడం జరిగిందన్నారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీని గుర్తించండి







- మంత్రి పొంగులేటికి సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి - అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తాం - సొసైటీలన్నీ ఏకతాటిపైకి రావాలన్న మంత్రి

**హైదరాబాద్, మే 11: సాక్ష్యం** జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయింపులో తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ని గుర్తించాలని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సొసైటి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నివాస స్థలాలు, గృహ వసతి కల్పించేందుకు 2008 లో తమ ఏర్పడిందని, ఈ సొసైటీలో గడిచిన 17 సంవత్సరాలలో నాలుగు దఫాలుగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో హైదరాబాద్ జిల్లాతో సహా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ మున్సిపాలిటీలలో వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పని దాదాపు వెయ్యి మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ తమ సొసైటీని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదని, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలతో ఏర్పాటు చేసే సమావేశాలకు సొసైటీని ఆహ్వానించకపోవడం, జేఏసీ లో తమను భాగస్వామ్యం చేయకపోడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి మేము వ్యతిరేకం కాదని, తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని పలు మార్లు అడిగినప్పటికీ స్థలం ఇవ్వలేదని,సొసైటీ నిబంధన ప్రకారం స్థలం కేటాయిస్తే అందుకు ప్రభుత్వం నిర్ణయించిన నామినల్ ధర చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని కూడా గత ప్రభుత్వానికి పలు మార్లు తెలియజేయడం జరిగిందని, అయినా అప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించి న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలిస్తాం**
**-సొసైటీలన్ని ఏకం కావాలి**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తమ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి చిత్తశుద్ధతో ప్రయత్నం చేస్తుందని, ఇందుకోసం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలన్ని ఏకతాటిపైకి రావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, అన్ని సొసైటీలు కలిసి జేఏసీగా ఏర్పడి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తయారు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కాకినాడలో రియల్ ఎస్టేట్ మాఫియా దౌర్జన్యం..?





- మధ్యవర్తికి 50 లక్షలు ఎగ్గొట్టి కుటుంబాన్ని చంపేస్తామని బెదిరింపులు..?
- తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు " పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు " మద్దతు..!
- కలెక్టరేట్‌లో బాధితుడి ఫిర్యాదు..?

**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** రియల్ ఎస్టేట్ రంగంలో అమాయకులను మోసం చేయడం నమ్ముకున్న వారిని నట్టేట ముంచడం మాఫియాకు పరిపాటిగా మారింది.తాజాగా కాకినాడలో ఒక రియల్ ఎస్టేట్ మధ్యవర్తిని ఐదుగురు వ్యక్తులు కలిసి దారుణంగా మోసం చేశారు.దాదాపు 50 లక్షల 54 వేల రూపాయల లాభాన్ని ఎగ్గొట్టడమే కాకుండా డబ్బులు అడిగితే కుటుంబంతో సహా అంతమొందిస్తామని బెదిరింపులకు దిగారు.ఈ ఘటనతో బాధితుడు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన మీకోసం ప్రజావాణి కార్యక్రమంలో తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు " పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు "తో కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుడు కొప్పిశెట్టి రమణ తెలిపిన వివరాల ప్రకారం సర్పవరం ప్రాంతంలోని సర్వే నంబర్ 2192దీ ఎల్పీ నంబర్ 212 ఆఫ్ 82లో ఉన్న 978 గజాల స్థలాన్ని అమ్మకందారులైన వద్ది నిరుపమ మరియు ఆమె తండ్రి డాక్టర్ వద్ది వెంకటేశ్వరరావు వద్ద నుండి కొనుగోలు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడు రమణ ఈ భూమిని అమెరికాలో ఉంటున్న జొన్నాడ సూర్య ప్రకాశరావుకు అతని తండ్రి ఉమామహేశ్వరరావు ద్వారా 4 కోట్ల 70 లక్షల రూపాయలకు విక్రయించేలా డీల్ మాట్లాడారు.అయితే మధ్యలో రమణకు రావాల్సిన లాభాన్ని ఇవ్వకుండా అమ్మకందారులు మరియు కొనుగోలుదారులు రహస్యంగా చేతులు కలిపారు.మధ్యవర్తి అయిన రమణకు తెలియకుండానే కాకినాడ టౌన్‌లో గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేసేశారు.తనకు రావాల్సిన కమిషన్ మరియు లాభం 50 లక్షల 54 వేల రూపాయల గురించి అడిగేందుకు వెళ్లిన రమణకు నిందితుల నుండి బెదిరింపులు ఎదురయ్యాయి.మా వెనుక రాజకీయ నాయకులు ఉన్నారు మాకు రౌడీయిజం కూడా తెలుసు డబ్బులు అడిగితే నిన్ను నీ కుటుంబాన్ని భూమి మీద లేకుండా చేస్తాం అంటూ కోటగిరి శ్రీకాంత్ జొన్నాడ ఉమామహేశ్వరరావు తదితరులు బహిరంగంగానే హెచ్చరించినట్లు బాధితుడు ఆరోపించారు.ఒక సామాన్య వ్యాపారిని మోసం చేసి అడిగితే చంపేస్తామనడం వీరి బరితెగింపుకు నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగకపోవడంతో కలెక్టర్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి అక్రమాలు పెరిగి పోతున్నాయని బాధితుడికి తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.నిందితులైన ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధితుడికి రావలసిన సొమ్మును రికవరీ చేయాలని కోరారు.లేనిపక్షంలో తెలుగు జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.నిందితులుగా వద్ది నిరుపమ కోటగిరి శ్రీకాంత్ డాక్టర్ వద్ది వెంకటేశ్వరరావు జొన్నాడ ఉమామహేశ్వరరావు జొన్నాడ సూర్య ప్రకాశరావు పేర్లను బాధితుడు పేర్కొన్నారు. ప్రాణ భయంతో ఉన్న తనకు మరియు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ జరపాలని బాధితుడు కొప్పిశెట్టి రమణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ మే 11:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆర్మూర్ అయ్యప్ప సేవాసమితినూతనకార్యవర్గాన్ని గురుస్వాముల సమక్షంలో నూతన అధ్యక్ష,కార్యదర్శులను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షునిగా పుట్టి మురళి, కార్యదర్శిగా మీసాల రవి, కోశాధికారిగా గాజరెడ్డి నర్సారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పెంట జలంధర్, గౌరవసలహాదారులుగా జనార్ధన్ గౌడ్, రెడ్డి ప్రకాష్, పోల సుధాకర్, మసాలా సత్యనారాయణ, కాటిపల్లి వెంకటరెడ్డి(పెద్దకాటి), నూతుల శ్రీనివాస్, దత్తు ప్రభు, తిరుపతి రెడ్డి, కొట్టాల సుమన్, వందన లక్ష్మీనారాయణ, ఖందేష్ శ్రీనివాస్, గంట విప్లవ్, పూల నర్సయ్య, పూజ నరేందర్, ఉపాధ్యక్షులుగా బాలాజీ గంగామోహన్, కత్రాజీ ఉదయ్, నందు, దొడ్ల గోపాల్, గటడి గంగా మోహన్ (పెర్కిట్), మహేష్ మోటార్స్ మహేష్, సహాయకోశాధికారిగా షేర్ ఒడ్డేన్న, సంయుక్త కార్యదర్శిలుగా సియట్ అశోక్, పూల ప్రసాద్, ఏనుగు రాహుల్, బాశెట్టి రాజేందర్ (పెర్కిట్), రాజేందర్ (బాపు), భజన మండలి సాంస్కృతిక కార్యక్రమాల ఇన్చార్జిగా శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మగ్గిడి వెంకటేష్, నూతుల జైపాల్, జన్నెపల్లి రంజిత్, ధన్పాల్ శివ, శుభం, సభ్యులుగా గోల్డ్ కిషన్, కాసుల నవీన్, గంగాధర్ గౌడ్, గుజరాతి సాగర్, సర్జికల్ రాజేష్, తదితరులను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన గురుత్వర బాధ్యతను శ్రద్ధతో, భక్తితో అయ్యప్ప సేవా సమితి అభివృద్ధి కోసం పాటుపడతానని, నూతన ఆలయ నిర్మాణానికి, అయ్యప్ప మాల ధారణ సమయంలో స్వాములకు మౌలిక వసతులు, మాస పూజ, అన్న వితరణ సమయంలో తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన, కృషి చేసిన గురు స్వాములు అందరికీ పాదాభివందనాలు తెలియజేశారు. ప్రతి అయ్యప్ప స్వామి భక్తులతో మమేకమై, గురు స్వాముల సలహా సూచనల మేరకు సేవ సమితి అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతోపాటు, కౌన్సిలర్లు సడక్ వినోద్, నర్మే నవీన్, సురేష్, నరేష్, అల్జాపూర్ మహేందర్, మీసాల రాజేశ్వర్, గిరీష్, సృజన్, గంగాధర్, మీసాల మహేష్, పూల నాగి తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు భరోసా.. ధాన్యం కొనుగోళ్లలో వేగం..







- కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మిక తనిఖీ - రవాణా, అన్లోడింగ్‌లో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు - "రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు" - జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశాలు

**మెదక్ జిల్లా, కొల్చారం, రంగంపేట్, మే 11 (సాక్ష్యం న్యూస్):-** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధాన్యం రవాణాలో ఎటువంటి జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, మిల్లర్లు కూడా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సత్య సాయి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోళ్లు, గన్ని బ్యాగుల సరఫరా, లారీల కేటాయింపు, ఓపీఎంఎస్ నమోదు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కొల్చారం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యాన్ని సత్యసాయి రైస్ మిల్లుకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కేంద్రంలో హమాలీల కొరత లేదని, ధాన్యం రవాణా ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచుగా సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రైతు ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం: ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ

**( సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, మే 11 :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ . భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



## చెరువు మింగేసిన కబ్జా రాక్షసులు..!





- రాజకీయ అండతో చెరువు మాయం..? రైతుల ఆవేదనతో ప్రజావాణిలో సంచలన ఫిర్యాదు
- "8 ఎకరాల చెరువు.. ఇప్పుడు మిగిలింది ఎకరం నరే..!"
- తహసీల్దార్ కార్యాలయంలో రైతుల గగ్గోలు.. చెరువును కాపాడాలని వినతి

**మెదక్ జిల్లా,టేక్మాల్, మే 11 (సాక్ష్యం న్యూస్):-** టేక్మాల్ మండల పరిధిలోని చంద్రు తాండలో గంగన్న కుంట చెరువు కబ్జాల బారిన పడిందంటూ రైతులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సంచలన ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ చెరువును ఆక్రమించి సాగు భూమిగా మార్చుకున్నారని రైతులు తీవ్ర ఆరోపణలు చేశారు.రైతులు తహసీల్దార్ తులసిరామ్‌కు సమర్పించిన వినతి పత్రంలో తెలిపిన వివరాల ప్రకారం.. తాండ పరిధిలో ఉన్న గంగన్న కుంట చెరువు మొత్తం 8 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉండగా, ప్రస్తుతం కేవలం ఎకరం నర భూమి మాత్రమే చెరువుగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా భూమిని కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు.2006లో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన సర్వేలో చెరువు పూర్తి విస్తీర్ణం 8 ఎకరాల 12 గుంటలుగా నిర్ధారణ అయినప్పటికీ, కొందరు వ్యక్తులు రాజకీయ అండతో చెరువును తమ ఇష్టారాజ్యంగా ఆక్రమించుకున్నారని రైతులు మండిపడ్డారు. ఇదే అంశంపై గత మార్చి నెలలో జిల్లా కలెక్టర్‌కు కూడా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఫిర్యాదు అనంతరం కలెక్టర్ ఆదేశాలతో సర్వే అధికారులు చెరువును పరిశీలించేందుకు వెళ్లారని, అయితే ఆ సమయంలో భూమిలో వరి పంట ఉండటంతో పంట కోత అనంతరం సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం పంట కోత పూర్తయినందున వెంటనే సర్వే చేపట్టి చెరువు హద్దులను గుర్తించాలని డిమాండ్ చేశారు.చెరువు కబ్జాలకు గురికావడంతో వర్షపు నీరు నిల్వ లేక పశువులు, చెరువు కింద సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చెరువును కబ్జా కోరల్లో నుంచి రక్షించి తాండ ప్రజలకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తాండ నాయకుడు కాట్రోత్ విట్టల్ నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్, వార్డ్ సభ్యులు దశరథ్, నరేందర్, గేమ్యాలాల్, చందర్, నిఖిల్, చంద్రుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బొడ్డు బాలకృష్ణకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల



**చిట్యాల మే 11 (సాక్ష్యం);** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బొడ్డు బాలకృష్ణ సంతాప సభకు ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ నెల 1వ తేదీన న్యోష్ ల్యాబ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో బాలకృష్ణ మృతి చెందగా సోమవారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్,నాయకులు అందే రాములు అద్దెల లింగారెడ్డి స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– పుర చైర్మన్ పందిరి గీత రమేష్ – పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం





**చిట్యాల, మే 11(సాక్ష్యం);** సమయం ఎంతో విలువైనదని, విద్యార్థులు బాల్యం నుంచే దానిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చిట్యాల పురపాలిక చైర్మన్ పందిరి గీత కోరారు. చిట్యాల పురపాలిక పరిధిలోని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆమె వేసవి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పుస్తకాలలో ఉండే పాఠ్యాంశాలతో పాటు ఆసక్తి గల నైపుణ్యాలను అభ్యసించడానికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యా వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ మాట్లాడుతూ, వేసవి శిబిరంలో యోగా, వ్యాయామం, క్రీడలు నేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి స్వీయ క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థులకు అభ్యసన సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, జి.ఇందిర,ఎన్.సైదులు, జి.శైలజ, జె.మంజుల, సిహెచ్.శంకర్, ఎన్.సరళ, డి.కుసుమ, కంప్యూటర్ శిక్షకులు బి.నవీన్, యోగా శిక్షకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయుత

– మానవత్వాన్ని చాటుకున్న 2006–07 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు



**చిట్యాల మే 11(సాక్ష్యం);** స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడమే కాదు, కష్టంలో ఉన్న మిత్రుని కుటుంబానికి కొండంత అండగా నిలవడమని నిరూపించారు.నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సిలువేరు వెంకటేష్ ఇటీవల అకాల మరణం చెందారు.ఆయన హఠాన్మరణంతో ఆ కుటుంబంలో అలుముకున్న చీకట్లను చూసి చలించిన ఆయన తో కలిసి చదువుకున్న పదవ తరగతి 2006–07 బ్యాచ్ అండగా నిలిచారు.మిత్రులు తమ వంతు సహాయంగా యాభై ఆరు వేల రూపాయల నగదును మంగళవారం వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.చిన్న వయసులోనే మిత్రుడు మరణించడం తీరని లోటని,వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా మిత్రబృందం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఆవుల రాము యాదవ్, ఊట్కూరి రమేష్, మాచర్ల యాదగిరి, ఆవనగంటి ఆంజనేయులు, తోటకూర మహేష్, మైల వేణు, ఆవనగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు. చదువు పూర్తై దాదాపు 18 ఏళ్లు గడుస్తున్నా, నాటి మిత్రుని కష్టాన్ని చూసి స్పందించిన వీరి దాతృత్వాన్ని గ్రామస్తులు అభినందించారు.

# తడిసిన ప్రతి గింజను కొనాలి

– జోకిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

– తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్ మే 11 (సాక్ష్యం** )తడిసిన ప్రతి వరి ధాన్యాన్ని కొనాలని, జోకిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద తడిసిన ధాన్యాన్ని కొనాలని రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న ధాన్యాన్ని తరలించడానికి అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని, రైతులను తూకాల, తాలు, పేరుతో రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రైతుల వద్ద వందల క్వింటాళ్ల వరి ధాన్యం ప్రభుత్వం కొంటుందని ఆశతోటి వ్యవసాయం మార్కెట్ యార్డుల్లో పోసి పెడితే, ఆదివారం అకాల వర్షం తోటి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని కొనమని చెబుతున్నారని దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.అధికారులు మిల్లర్ల సమన్వయంతో దాన్యం వేగంగా మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట హమాలీల సంఖ్యను పెంచడంతోపాటు అదనంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకురాలు చీర్క అలివేలు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, బండారు నరసింహ, రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య, పర్నే ధర్మారెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, పొట్ట శ్రీను, బొజ్జ బాలయ్య, జెక్కిడి గోపాల్ రెడ్డి, అంజిరెడ్డి, చీర్క సంజీవరెడ్డి, పడమటి కృష్ణారెడ్డి, లింగయ్య, కృష్ణ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.







## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ

# వేడుకలకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరు

– బెంగళూరులో జరిగే వేడుకల్లో ప్రసంగించనున్న ప్రధాని – గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలకూ ప్రత్యేక ఆకర్షణ



**బెంగళూరు, సాక్ష్యం న్యూస్** గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2026 మే 10న బెంగళూరులోని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించనున్న ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా సంస్థ స్థాపకులు రవిశంకర్ గురూజీ 70వ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించబడనున్నాయి .ప్రపంచంలోని 182కు పైగా దేశాల నుంచి లక్షలాది మంది ఆన్‌లైన్ మరియు ప్రత్యక్షంగా పాల్గొననున్న ఈ మహాసభ, నాలుగున్నర దశాబ్దాలుగా సాగుతున్న ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ మానవతా, ఆధ్యాత్మిక సేవా ప్రయాణానికి ప్రతీకగా నిలవనుంది.ఈ వేడుకల్లో భాగంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కొత్తగా నిర్మించిన "ధ్యాన్ మందిర్"ను ప్రారంభించనున్నారు. అలాగే మానసిక ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక మార్పు వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా చేపట్టనున్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.ప్రభుత్వ ప్రతినిధులు, ఉన్నతాధికారులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, సీఈఓలు, విద్యార్థులు, గృహిణులు, వృద్ధులు, అంతర్జాతీయ ప్రతినిధులు సహా సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ నాయకత్వంలో సంస్థ ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వైశాల్యాన్ని ప్రతిబింబించే విశిష్ట వేదికగా ఈ మహోత్సవం నిలవనుంది.

**ప్రపంచ శాంతి కోసం గ్లోబల్ మెడిటేషన్**

2026 మే 13న గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో "గ్లోబల్ మెడిటేషన్ ఫర్ వరల్డ్ పీస్" కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా పాల్గొనగల ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

1981లో స్థాపించబడిన ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రస్తుతం 182 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రపంచవ్యాప్త స్వచ్ఛంద మానవతా మరియు విద్యా సంస్థగా ఎదిగింది. "సుదర్శన్ క్రియ" వంటి శ్వాస సాధన పద్ధతులు, గ్రామీణాభివృద్ధి, సహజ జీవన విధానాల ప్రోత్సాహం వంటి పునాది స్థాయి కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసింది.

**వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమాలు**

పాలన, వ్యాపారం, మీడియా, విద్య, కళలు మరియు పౌర సమాజంలో నైతిక విలువలపై గ్లోబల్ లీడర్‌షిప్ డైలాగ్స్, సమ్మిట్స్.

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకలాపాలు ఉన్న 182 దేశాల సంస్కృతులను ప్రతిబింబించే సంగీత, నృత్య, కళా ఉత్సవాలు.

దేశంలోని 450కు పైగా జిల్లాల్లో "అన్‌సంగ్ ఎవరీడే హీరోస్" సన్మాన కార్యక్రమాలు.

వివిధ రంగాల్లో మరింత మానవీయ, సుస్థిర విధానాలపై థీమాటిక్ రౌండ్‌టేబుల్ సమావేశాలు.

మే 25--26 తేదీల్లో ఖైదీల సంక్షేమం, జైలు సంస్కరణలపై ప్రత్యేక విధాన చర్చలు.

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో నిర్వహించిన యువ నాయకత్వ మార్పిడి కార్యక్రమం.

భారతీయ సంస్కృతి, యోగ, ఆధ్యాత్మిక జీవన విధానాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కీలక పాత్ర పోషించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం పెరుగుతున్న సాఫ్ట్ పవర్‌కు ఈ సంస్థ సేవలు కూడా ప్రధాన బలంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

**ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్య**

"ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రజలకు అవగాహనతో, కరుణతో, తమ మూలాలతో అనుబంధంతో జీవించడం నేర్పింది. అదే యోగ యొక్క అసలు సారం. ప్రపంచం ఆందోళనలు, ఘర్షణలు, ఒంటరితనానికి సమాధానాలు వెతుకుతున్న ఈ సమయంలో దాని చూపు క్రమంగా భారతదేశం వైపు మళ్లుతోంది."

**గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ వ్యాఖ్య**

"ప్రతి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఒక ఆరోగ్యకరమైన సమాజానికి సంకేతం. గత 45 సంవత్సరాలుగా మేము అదే లక్ష్యంతో పనిచేస్తున్నాం."

# చెర్వుగట్టు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

– ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

– చైర్మన్‌గా వారాల రమేష్‌తో పాటు 13 మంది డైరెక్టర్ల బాధ్యతల స్వీకారం











**నార్కట్ పల్లి మే 11(సాక్ష్యం);** నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ ఆలయ నూతన చైర్మన్‌గా నియమితులైన వారాల రమేష్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన డైరెక్టర్లుగా కొమ్ము శ్రీను,మదుల నరసింహ,రంగ శ్రావణ్ కుమార్,నల్ల అనిత,పాల మహేష్, వీరవెల్లి రఘునాథ్,మర్రి లింగస్వామి, గడ్డగూటి యాదయ్య,రేగట్టె శ్రీనివాస్ రెడ్డి,ప్రజ్ఞాపురం సత్యనారాయణ,ఎదుకుల సంపత్ కుమార్,కమ్మలపల్లి మల్లేష్,గౌరిదేవి లక్ష్మయ్యలు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పురాతనమైన మహిమాన్వితమైన చెర్వుగట్టు ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని,ఆలయ ప్రగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ మండల ఇన్స్పెక్టర్ సుమతి,మండల పార్టీ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య,చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు, దేవాదాయ శాఖ అధికారులు,పూర్వ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

– 15 రోజుల్లో 90 శాతం పూర్తి చేయాలని

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం



**మహబూబ్‌నగర్, మే 11 ( సాక్ష్యం బ్యూరో ) :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను ఎస్.ఐ.ఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో మ్యాపింగ్ వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్‌లో 62 శాతం, జడ్చర్లలో 75 శాతం, దేవరకద్రలో 78 శాతం ఎస్.ఐ.ఆర్ పూర్తి చేశామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటివరకు సగటున 71 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని, రాబోయే 15 రోజుల్లో దీనిని 90 శాతానికి చేరుకునేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమిస్తూ, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీఓ నవీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## జిఎం ఆఫీస్ చాంబర్‌లో

# సింగరేణి యాజమాన్యం



**భూపాలపల్లి ఏరియా (సాక్ష్యం) న్యూస్ మే 11:** బీసీ ఓబీసీ లైజనింగ్ ఆఫీసర్ గా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శసిలివేరి మురళీ మోహన్ నియమించడం జరిగింది ఈ సందర్భంగా సింగరేణి బిసి ఓబీసీ జనరల్ సెక్రెటరీ నల్లపురి రమేష్ అధ్యక్షతన వివిధ ఏరియాల లైజనింగ్ ఆఫీసర్ తో పాటు ఏరియా జనరల్ మేనేజర్ భూపాలపల్లి ఏరియాలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది ఏరియా జనరల్ మేనేజర్ లైజనింగ్ ఆఫీసర్ గా నియమితులైన సిలివేరి మురళీమోహన్ ని అభినందిస్తూ శాలువతో సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా లైజనింగ్ ఆఫీసర్ గా నియమించినందుకు సి.ఎం.డి జ్యోతి బుద్ధ ప్రకాష్ కి డైరెక్టర్ గౌతమ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ ఓబీసీ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల తనిఖీ



**కోదాడ మే 11, (సాక్ష్యం)** దోరకుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా రోడ్డు ఫార్మేషన్ పనిని సూర్యాపేట జిల్లా డీఆర్డీఓ సన్యాసయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ టానియా మండల టిఏ.బి. రామకృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ పాలిక సురేష్ గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు , కస్పరాజు సురేష్ ,పత్తిపాక రామ్మూర్తి ,ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ సతీష్ మేట్స్ జరీనా, హమీద్ గ్రామ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## రాజకీయ బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్‌లు

# తీసుకురావద్దు

ఐపీఎల్‌లో భాగంగా ఆదివారం జరిగే మ్యాచ్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తన అభిమానులకు ఓ విజ్ఞప్తి చేసింది. ఈ మ్యాచ్‌కు రాజకీయ పార్టీలకు చెందిన ఎలాంటి బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్‌లు తీసుకురావద్దని సూచించింది. "మైదానానికి వచ్చి క్రికెట్, క్రీడాస్ఫూర్తిని ఆస్వాదించండి. మా సూపర్ ఫ్యాన్స్‌కు ప్రేమతో ఓ విజ్ఞప్తి. పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన జెండాలు, హోర్డింగ్స్, బ్యానర్లు తీసుకురావొద్దు. పసుపు రంగుపై ప్రేమతో గేమ్‌ను ఎంజాయ్ చేయండి" అని సీఎస్‌కే ఓ ప్రకటనలో పేర్కొంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీ నటుడు విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలోనే ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, ఆదివారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో చెన్నై జట్టు తలపడనుంది. విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రిగ కళగం పార్టీ అధికార గుర్తు విజిల్ కావడమే ఇందుకు కారణం. అటు సీఎస్‌కే అభిమానులకు సైతం విజిల్‌తో విడదీయరాని అనుబంధం ఉంది. కొన్నేళ్లుగా సీఎస్‌కే 'విజిల్ పోడు' అనే నినాదాన్ని ప్రచారం చేస్తోంది. దీంతో సీఎస్‌కే మ్యాచ్ జరిగిన ప్రతీ సారి అభిమానులు మైదానంలోకి విజిల్ తీసుకుని వచ్చి ఎంజాయ్ చేస్తుంటారు. కాగా, చెన్నైలోని స్టేడియంలోకి రాజకీయ చిహ్నాలను అనుమతించకపోవడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ సమయంలో కూడా ఫ్యాన్స్‌ను టీవీకే గుర్తు అయిన విజిల్‌ను అభిమానులు మైదానంలోకి తీసుకెళ్లకుండా అడ్డుకొన్నారు. అప్పట్లో స్టేడియం బయట కూడా విజిల్స్ విక్రయాలను పోలీసులు నిషేధించారు. ఇది అభిమానులను తీవ్ర కలవరానికి గురి చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ దీనిపై వివరణ ఇచ్చింది. తాము లేదా బీసీసీఐ, ఐసీసీ విజిల్‌పై ఎటువంటి ఆంక్షలు విధించలేదని వెల్లడించింది. ఇది కేవలం స్థానిక పోలీసు యంత్రాంగం విధించిన ఆంక్షలు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది.

ఇదిలా ఉండగా, తమిళనాడు రాజధాని చెన్నై బిజీబిజీగా మారింది. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. అభిమానుల కోలాహలం, విజిల్ శబ్దాల నడుమ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత 9 మంది టీవీకే నాయకులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. ఇక ఐపీఎల్ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇండియన్ అథ్లెటిక్స్ సిరీస్ -6 ఈవెంట్‌కూ చెన్నైనే వేదిక కావడం గమనార్హం. దీంతో భద్రతకు సంబంధించి చెన్నై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీని అప్పగిస్తారంటూ జరుగుతున్న ప్రచారానికి సంజు శాంసన్ తెరదించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ ప్రచారానికి వ్యాఖ్యతలే ఆజ్యం పోశారు. మాజీ క్రికెటర్ ఆర్ అశ్విన్ కూడా సంజు కచ్చితంగా కెప్టెన్సీ చేపట్టే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించడంతో ఈ ప్రచారం ఊపందుకొంది. ఈ క్రమంలోనే తాజాగా సంజు ఓ ప్రోమో వీడియోలో అభినవ్ ముకుంద్‌తో మాట్లాడుతూ ఈ ప్రచారానికి తెరదించాడు. తాను ఎటువంటి డిమాండ్లతో చెన్నై జట్టులో చేరలేదని క్లారిటీ ఇచ్చాడు. మీరు కొత్త ఇంట్లోకి ప్రవేశించే సమయంలో ఎలాంటి డిమాండ్లతో వెళ్లకూడదని నేర్చుకొన్నానని అన్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌కు ముందు కూడా సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఓ వీడియోలో మాట్లాడుతూ చెన్నై జట్టు రుతురాజ్ కెప్టెన్సీ నుంచి చాలా నేర్చుకొంటుందని అన్నారు. అదే సమయంలో సంజుపై ఒత్తిడి ఉంచాలని తాను భావించడంలేదని అభిప్రాయపడ్డారు.

## ఊర్విల్ పటేల్ అరుదైన రికార్డు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అద్భుతం చోటుచేసుకుంది. చెన్నై సూపర్ సింగ్స్ యువ ఆటగాడు ఊర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. నేడు చెన్నై వేదికగా లక్నో సూపర్ జయంట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. దీంతో సురేష్ రైనా పేరిట ఉన్న పదేళ్ల రికార్డును సమం చేశాడు. రైనా 2014లో పంజాబ్ మీదనే 13 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఇప్పుడు ఊర్విల్ అదే ఘనత సాధించడం విశేషం. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన అభిమానులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. పవర్ ప్లే సమయంలోనే ఊర్విల్ తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. గ్రౌండ్‌లో ప్రతి బంతిని బౌండరీకి పంపుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన అద్భుతమైన హిట్టింగ్ తో స్టేడియం మొత్తం హోరెత్తిపోయేలా చేశాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. పవర్ ప్లే ముగియకముందే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేలంలో తక్కువ ధరకు అమ్ముడైన ఈ ఆటగాడు ఇప్పుడు సంచలనంగా మారాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు.గతంలో సురేష్ రైనా 2014లో పంజాబ్ మీదనే కేవలం 13 బంతుల్లో యాభై పరుగులు చేశాడు. దశాబ్ద కాలంగా ఆ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. ఇప్పుడు ఊర్విల్ పటేల్ రైనాతో కలిసి ఉమ్మడి రికార్డును నెలకొల్పాడు. ఐపీఎల్ లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన రికార్డు యశస్వి జైస్వాల్ (13 బంతులు) పేరిట ఉంది. కెఎల్ రాహుల్ 14 బంతుల్లో ఈ ఘనత సాధించాడు.



## ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా గుడ్ బై..?

ముంబై ఇండియన్స్‌లో ఏం జరుగుతోంది..? కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిజంగానే గాయపడ్డాడా..? లేదా కావాలనే గత రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడా..? మేనేజ్‌మెంట్‌తో విభేదాల రావడంతో టీమ్‌ను వీడాలని నిర్ణయించుకున్నాడా..? ఈ ప్రశ్నలకు బలాన్ని చేకూర్చేలా ముంబై ఇండియన్స్ అకౌంట్‌ను అన్‌ఫాలో చేసి.. కొన్ని గంటల తర్వాత మళ్లీ ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. తన



సోషల్ మీడియా ఖాతాల్లో ముంబై ఇండియన్స్‌కు చెందిన పోస్టులను మొత్తం డిలీట్ చేశాడు. గత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై.. ఈసారి దారుణమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. ఆడిన 11 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే సాధించింది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. మొదటి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించినా.. ఆ తరువాత టీమ్ పూర్తిగా గాడి తప్పింది. రోహిత్ శర్మ గాయం కారణంగా నాలుగు మ్యాచ్‌లు దూరం కావడం.. బుమ్రా వికెట్లు తీయకపోవడం.. సూర్యకుమార్ యాదవ్ పూర్ ఫామ్‌లో ఉండడం.. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలో పాండ్యా విఫలమవ్వడం.. జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ సీజన్‌లో పాండ్యా మూడు మ్యాచ్‌ల్లో ఆడలేదు. పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పాండ్యాపై వార్తలు మొదలయ్యాయి. వచ్చే సీజన్‌కు పాండ్యా మరో జట్టులోకి వెళతాడని ప్రచారం మొదలుపెట్టారు. తన మాజీ టీమ్ గుజరాత్ టైటాన్స్‌లోకి మళ్లీ వెళ్లిపోతాడని రూమర్లు అంటూ స్టార్ చేశారు. హెడ్ ఆశిష్ నెహ్రాకు కాల్ చేసి.. 'నెహ్రా.. జీ నేను వచ్చేస్తున్నా..' అన్నాడని ట్రోల్స్ చేస్తున్నారు. హార్దిక్ పాండ్యా గాయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే కీలకమైన అప్‌డేట్ ఇచ్చారు. పాండ్యా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతున్నాడని.. వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడని వెల్లడించారు. అతని ఫిట్‌నెస్ విషయంలో జట్టు యాజమాన్యం ఎలాంటి రిస్క్ తీసుకోవాలనుకోలేదని.. అందుకే ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌కు అతనికి విశ్రాంతినిచ్చినట్లు తెలిపారు. అతని పరిస్థితిని బట్టి వచ్చే మ్యాచ్‌కు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



## కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్: కృనాల్ పాండ్యా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 వికెట్లతో స్టన్నింగ్ విక్టరీ అందుకుంది. కృనాల్ పాండ్యా(46 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ ఆర్‌సీబీని కృనాల్ ఆదుకున్నాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కృనాల్ పాండ్యా గతేడాది కూడా ఈ తరహా మ్యాచ్ ఒకటి ఆడినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో తనకు అండగా విరాట్ కోహ్లీ ఉన్నాడని గుర్తు చేసుకున్నాడు. టీమిండియాకు ఆడటమే తన లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చాడు.' గతేడాది కూడా మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు మేం 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయాం. అప్పుడు కూడా నేనే బ్యాటింగ్‌కు వచ్చాను. కానీ ఆ మ్యాచ్‌లో నా ముందు ఒక '+ూాు' నిలబడి ఉన్నాడు. అతని పేరే విరాట్ కోహ్లీ. విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ఉన్నప్పుడు పనులు చాలా సులువు అవుతాయి. అతను మైదానంలోకి తీసుకువచ్చే ఆరా, శక్తి మరేదానితోనూ సరితూగవు.

## ఐపీఎల్ 2026 నుండి ముంబై ఔట్

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. చివరి బంతి వరకు టెన్షన్.. టెన్షన్‌గా సాగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీనే విక్టరీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై 7 వికెట్ల నష్టానికి 166 పరుగులే చేసింది. 167 రన్స్ టార్గెట్‌ను ఆర్సీబీ చివరి బంతికి చేజ్ చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో కృనాల్ పాండ్యా హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడినా కృనాల్ పాండ్యా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 46 బంతుల్లోనే 73 రన్స్ చేసి.. తిలక్ వర్మ



అద్భుతమైన క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. 2 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొందింది. ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో టాప్‌కి దూసుకెళ్లింది బెంగళూరు. ఈ మ్యాచ్‌లో ఓటమితో టోర్నీ నుంచి ముంబై ఇండియన్స్ నిష్క్రమించింది. ఇక 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరుకి కూడా ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. పేసర్ దీపక్ చాహర్ నిప్పులు చెరిగే బంతులతో విరాట్ కోహ్లీని డకౌట్ చేశాడు. కోహ్లీ వరుసగా రెండో మ్యాచ్‌ల్లోనూ సున్నాకే వెనుదిరగడం ఫ్యాన్స్‌ను నిరాశపరిచింది. పవర్‌ప్లే ముగిసేసరికి పడిక్కల్, కెప్టెన్ రజత్ పాటిదార్ వికెట్లను కూడా కోల్పోయి ఆర్సీబీ కష్టాల్లో పడింది. ఆ సమయంలో కృనాల్ పాండ్యా, యువ ఆటగాడు జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. కృనాల్ కేవలం 32 బంతుల్లోనే మెరుపు అర్ధసెంచరీ సాధించి మ్యాచ్‌ను ఆర్సీబీ వైపు తిప్పాడు. చివర్లో జితేష్ శర్మ ఆఖరి బంతికి కావాల్సిన పరుగును సాధించి ఆర్సీబీ సంచలన విజయాన్ని నమోదు చేశాడు. ఈ విజయంతో ఆర్సీబీ 11 మ్యాచ్‌లలో 7 విజయాలు, 4 ఓటములతో 14 పాయింట్లు సాధించి రన్ రేట్ ం1.103తో టేబుల్‌లో టాప్‌కి దూసుకెళ్లింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కి కూడా 14 పాయింట్లు ఉన్నాయి కానీ ఆర్సీబీ ముందంజలో ఉంది. ఇక ముంబై ఇండియన్స్ 10 మ్యాచ్‌లలో సుమార్ 6 పాయింట్లు మాత్రమే సాధించి ప్లేఆఫ్స్ ఆశలను కోల్పోయింది.

## భువనేశ్వర్ అరుదైన ఘనత

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైతో ఆదివారం రాత్రి జరిగిన సీజన్ 54వ మ్యాచ్‌లో భువీ అదరగొట్టాడు. తద్వారా 19 ఏళ్ల టోర్నీ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే నమోదైన ఒక అద్భుతమైన రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. భువీ కేవలం రికార్డు మాత్రమే కాదు, ఎన్నటికీ చెరిగిపోని ఫీట్ లిఖించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో 6 సార్లు 3 వికెట్ల హాల్ సాధించిన రెండో బౌలర్‌గా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ నిలిచాడు. అంతకుముందు



ఈ ఘనతను 2021లో హర్షల్ పటేల్ మొదటిసారి సాధించాడు. అయితే హర్షల్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం భువీకి ఉంది. ఎందుకంటే ఆర్‌సీబీ ముంబైపై తన 11వ లీగ్ మ్యాచ్ ఆడింది. జట్టు మరో 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో భువీ కేవలం ఒక్కసారి 3 వికెట్ల హాల్ సాధిస్తే హర్షల్ పటేల్ రికార్డును బద్దలు కొట్టవచ్చు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో భువీ 4 ఓవర్లలో కేవలం 23 పరుగులు మాత్రమే ఇవ్వగా, ఎకానమీ 5.80గా ఉంది. ముంబైతో మ్యాచులో 4 వికెట్లు తీయడం ద్వారా భువీ పర్పుల్ క్యాప్‌ను మరోసారి అందుకున్నాడు. భువీ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లలోని 11 ఇన్నింగ్స్‌ల్లో 15.28 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన 4/23గా ఉంది. ఆయన ఎకానమీ 7.46గా ఉంది. భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు భువీ టోర్నీలో 201 మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌లలోని 201 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్‌లో 26.17 సగటుతో 219 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో అత్యుత్తమ ప్రదర్శన 5/19గా ఉంది. భువీ ఇప్పటికే 2 సార్లు 5 వికెట్ల హాల్ సాధించగా.. ఆయన ఎకానమీ 7.67గా ఉంది. భువనేశ్వర్ 2011 నుండి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం రాయ్‌పూర్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, తెలుగు స్టార్ తిలక్ వర్మ (57) అర్ధశతకంతో నిర్ణీత ఓవర్లలో 166 పరుగులు చేసింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లతో రాణించి 'పర్పుల్ క్యాప్' కైవసం చేసుకున్నాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీ ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యా (73) వీరోచిత ఇన్నింగ్స్‌తో చివరి బంతికి లక్ష్యాన్ని చేరుకుంది. ముంబై బౌలర్ కార్బిన్ బాష్ 4 వికెట్లు తీసినప్పటికీ ఆర్‌సీబీ విజయాన్ని అడ్డుకోలేకపోయాడు. ఈ గెలుపుతో 14 పాయింట్లతో ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరగా, ముంబై.. లక్నో జట్లు టోర్నీ నుండి అధికారికంగా నిష్క్రమించాయి. సోమవారం జరగనున్న తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది.

## ప్రియాన్ష్ ఆర్య పరుగుల విధ్వంసం

ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ 4 సార్లు ఈ ఘనత సాధించి అగ్రస్థానంలో ఉండగా, ప్రియాన్ష్ 3 సార్లతో రెండో స్థానంలో నిలిచాడు. మ్యాచ్ ఆరంభమైన మొదటి బంతికే సిక్సర్ కొట్టడం ప్రియాన్ష్‌కు ఇది కొత్తేమీ కాదు. 2025 సీజన్‌లో ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో తొలి బంతిని స్టాండ్స్‌కు పంపిన ఆర్య, ఇప్పుడు స్టార్క్ బౌలింగ్‌లోనూ అదే పునరావృతం చేశాడు.



ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధికంగా 4 సార్లు సిక్సర్లు బాదిన రికార్డు యశస్వి జైస్వాల్ పేరిట ఉండగా, ప్రియాన్ష్ ఆర్య ఇప్పటికే 3 సార్లు ఈ ఫీట్ సాధించి అతనికి చేరువయ్యాడు. గత సీజన్‌లో పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లడంలో ప్రియాన్ష్ ఆర్య కీలక పాత్ర పోషించాడు. ఈ ఏడాది కూడా ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి అతను అందిస్తున్న ఆరంభాలు జట్టును పట్టికలో అగ్రస్థానానికి చేరుస్తున్నాయి. కేవలం వేగంగా ఆడటమే కాకుండా, నిలకడగా పరుగులు సాధిస్తూ పంజాబ్ కింగ్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ నిజం చేస్తున్నాడు.




## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ 'పెద్ది' ట్రైలర్ మే 18న రిలీజ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ రూరల్ యాక్షన్-స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ తో ఇప్పటికే స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఆకట్టుకునే ఫస్ట్-లుక్ పోస్టర్ల, రెండు చార్ట్ బస్టర్ పాటలు, రెండు డిఫరెంట్ గ్లింప్స్ .. ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన 'పెద్ది', జూన్ 4న పాన్-ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుంది. ఓవర్సీస్ ప్రీమియర్లు జూన్ 3న జరగనున్నాయి. రిలీజ్ కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్న తరుణంలో చిత్ర నిర్మాతలు ఒక కీలక అప్డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు రామ్ చరణ్ పాత్రలోని రెండు షేడ్స్ చూపించిన టీమ్, ట్రైలర్‌లో సినిమా అసలు కథ, ప్రధాన పాత్రలను రివీల్ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రైలర్‌పై అంచనాలు మరింత పెరిగిపోయాయి. అంచనాలను మరింత పెంచుతూ విడుదలైన కొత్త పోస్టర్‌లో రామ్ చరణ్ పూర్తి స్థాయి 1960ల గ్రామీణ యువకుడి లుక్‌లో రైల్వే ట్రాక్‌పై నడుస్తూ కనిపిస్తున్నారు. విజువల్స్‌లోని ప్రతి చిన్న డీటెయిలింగ్ ఆ కాలాన్ని ఎంత సహజంగా, క్రియేటివ్‌గా రీక్రియేట్ చేశారో ఈ పోస్టర్ స్పష్టంగా చూపిస్తోంది. ఈ కొత్త గెటప్‌లో రామ్ చరణ్ అద్భుతంగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో 'పెద్ది' సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ అసాధారణ వేగంతో సాగుతూ కొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తున్నాయి. ఇంటర్నేషనల్ రిలీజ్ ను ప్రత్యంగిర సినిమాస్ నిర్వహిస్తోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తి స్థాయిలో రగ్గడ్ మేకోవర్‌తో కనిపించనున్నారు. కథలో విభిన్న టైమ్‌లైన్స్ ఉండటంతో ఆయన పాత్రకు డిఫరెంట్ వేరియేషన్స్ ఉంటాయని ఇప్పటికే విడుదలైన గ్లింప్సెస్ స్పష్టం చేశాయి. జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి బలమైన తారాగణం ఈ చిత్రంలో నటిస్తున్నారు. టెక్నికల్ గా 'పెద్ది' భారీ స్థాయిలో రూపొందుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.

## 2027 డిసెంబర్‌కు కల్కి-2 విడుదలకు ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ఎడి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి.



దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో భారతీయ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే సీక్వెల్‌కు సంబంధించిన సుమారు 30 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్‌లో అమితాబ్ బచ్చన్,కమల్ హాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది ప్రారంభంలో 'కల్కి 2' కీలక షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. మేకర్స్ ప్రణాళిక ప్రకారం 2027 ఏప్రిల్ నాటికి మొత్తం షూటింగ్ పూర్తి చేసి, ఆ తర్వాతి నెలలను పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకే కేటాయించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఈ సీక్వెల్‌లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కర్ణ పాత్రలకు మరింత ప్రాధాన్యం ఉండనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్, కమల్ హాసన్ మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం కేవలం కథకు పరిచయం మాత్రమేనని, అసలు యుద్ధం రెండో భాగంలోనే ప్రారంభమవుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీంతో 'కల్కి 2'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లే జరిగితే 2027 డిసెంబర్‌లో 'కల్కి 2' ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## పూజా కార్యక్రమాలతో టి.డి.ప్రసాద్ వర్మ దర్శకత్వంలో హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.1 లాంఛనంగా ప్రారంభం


హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టి.డి.ప్రసాద్ వర్మ దర్శకత్వంలో ఎన్.మహేశ్వరి, పి.జ్యోతి నిర్మిస్తోన్న కొత్త చిత్రం పూజా కార్యక్రమాలతో సోమవారం రోజున లాంఛనంగా ప్రారంభమైంది. అనురాగ్, సంతోష్, సాయి విక్రాంత్, అలీ, అలీగారు ఓ కీలక పాత్రలో మెప్పించనున్నారు. ప్రేక్షకులను ఆకట్టుకునే అన్నీ ఎలిమెంట్స్‌తో సినిమాను రూపొందిస్తున్నాం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తాం'' అన్నారు. హీరో మాట్లాడుతూ ''ప్రసాద్



చమ్మక్ చంద్ర, ఆటో రాంప్రసాద్, ఫణి, వినీత రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డి, నిర్మాత కె.అచ్చిరెడ్డి, నటుడు అలీ, డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఫణి సహ చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత కె.అచ్చిరెడ్డి క్లాప్ కొట్టగా, అలీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఎస్.వి.కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా.. డైరెక్టర్ టి.డి.ప్రసాద్ వర్మ మాట్లాడుతూ ''అనురాగ్ హీరోగా..ఎన్.మహేశ్వరి, పి.జ్యోతి నిర్మాతలుగా ప్రారంభమైన హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ చిత్రం ఓ డిఫరెంట్ కథాంశంతో ప్రేక్షకులను అలరించనుంది. ఈ సినిమా టీమ్‌ను ఆశీర్వదించటానికి వచ్చిన ఎస్.వి.కృష్ణారెడ్డిగారికి, అచ్చి రెడ్డిగారికి, శ్రీనివాస రెడ్డిగారికి స్పెషల్ థాంక్స్ వర్మగారు చెప్పిన పాయింట్ బాగా నచ్చింది. మంచి ప్రొడ్యూసర్ సపోర్ట్ దొరికింది. ఇందులో విలక్షణమైన పాత్రతో ఆడియెన్స్‌ను అలరించబోతున్నాను.అలీగారికి, ఎస్.వి.కృష్ణారెడ్డిగారికి, అచ్చి రెడ్డిగారికి థాంక్స్'' అన్నారు. సీనియర్ నటుడు అలీ మాట్లాడుతూ ''హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రాబోతున్న తొలి సినిమా. ఇందులో నేను కూడా ఓ మంచి పాత్రలో కనిపించబోతున్నాను. సినిమా మంచి విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అన్నారు. నిర్మాతలు ఎన్.మహేశ్వరి, పి.జ్యోతి మాట్లాడుతూ ''డైరెక్టర్ ప్రసాద్ వర్మగారు చెప్పిన వైవిధ్యమైన కథాంశంతో సినిమాను రూపొందిస్తున్నాం. మా బ్యానర్లో రానున్న తొలి సినిమా ఇది'' అన్నారు.

## వరుణ్ సందేశ్ హీరోగా కొమర మీడియా వర్క్స్ బ్యానర్ పై పూజా కార్యక్రమాలతో "నా వైఫ్ మిస్సింగ్" చిత్ర ప్రారంభం

వరుణ్ సందేశ్ హీరోగా కొమర మీడియా వర్క్స్ బ్యానర్ పై ఆహా సమర్పణలో శివ కంఠంనేని, ఆర్ వెంకటేశ్వర రావు నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "నా వైఫ్ మిస్సింగ్". ఇటీవలే నయనం వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్న స్వాతి ప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వంలో సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్ లో ఒక చక్కటి ప్రేమ కథగా ఈ చిత్రం రానుంది. ప్రవీణ్, మోహిత్, సత్య శ్రీ (జబర్దస్త్) తదితరులు కీలకపాత్రలు పోషించనున్నారు. సతీష్ కుమార్ ఎన్ఎస్ సినిమాటోగ్రఫీ చేయనున్న ఈ చిత్రానికి సాయి బాబు తలారి ఎడిటింగ్ చేస్తున్నారు. ఎన్నో చిత్రాలకు హిట్ మ్యూజిక్ అందించిన సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. ఉమర్జీ అనురాధ ఈ చిత్ర కథను అందించగా శ్రీనివాస్ మండల స్క్రీన్ ప్లే రైటర్ గా ఉండగా ఆదిత్య భార్గవ్ డైలాగ్స్ అందిస్తున్నారు.




ఇటీవలే ఈ చిత్రం పూజ కార్యక్రమాల తో ప్రారంభం కావడం జరిగింది. ఆహా బృందం స్క్రిప్ట్ అందించగా సీనియర్ నిర్మాత సి కళ్యాణ్ గారు మొదటి క్లాప్ కొట్టారు. నటుడు, నిర్మాత, ఫిలిం ఛాంబర్ సెక్రటరీ గౌరవనీయులు అశోక్ కుమార్ గారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా దర్శకుడు, జాతీయ అవార్డ్ గ్రహీత నీలకంఠ గారు తొలి షాట్ కు దర్శకత్వం వహించారు. కాగా నేటి నుండి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్స్, మిస్ అయిన వైఫ్ ఎవరు? అనే విషయాలు చిత్ర బృందం క్రమంగా విడుదల చేయనుంది.



## "టార్టాయిస్" చిత్రం టీమ్ తరపున హీరో రాజ్ తరుణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎన్ వి ఎల్ క్రియేషన్స్ మరియు మధుపాల మహా మూవీస్ పతాకం పై రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్ గా శ్రీనివాస్ అవసరాల మరియు ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలో రిత్విక్ కుమార్ దర్శకత్వంలో విజయ్ చౌదరి, శశిధర్ నల్ల, రామిశెట్టి రాంబాబు మరియు మధుపాల సురేష్ గార్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "టార్టాయిస్". అయితే ఈరోజు హీరో రాజ్ తరుణ్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీమ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా యూనిట్ సభ్యులు మాట్లాడుతూ "ఈ రోజు మా హీరో రాజ్ తరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు. మా చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీ గా ఉంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు. మా "టార్టాయిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. చాలా డిఫరెంట్ కథ. రాజ్ తరుణ్ 25వ చిత్రం గా కెరీర్ లో బెస్ట్ సినిమా అవుతుంది. శ్రీనివాస్ అవసరాల, ధన్య బాలకృష్ణ మరియు హీరోయిన్ అమృత చౌదరి క్యారెక్టర్స్ చాలా బలంగా ఉంటాయి. కొత్త స్క్రీన్ ప్లే తో డిఫరెంట్ కథ తో మంచి థ్రిల్లర్ చిత్రం ఇది. "హీరో కి నిద్రలో నడిచే అలవాటు ఉంది, నిద్ర లో నడుచుకుంటూ వెళ్లి కొన్ని మర్డర్స్ చేస్తాడు.తర్వాత ఏమి జరుగుతుంది" అనే కాన్సెప్ట్ తో ఈ చిత్రానికి చిత్రీకరించాం. షూటింగ్ అంత పూర్తి అయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని త్వరలోనే విడుదల చేస్తాం" అని తెలిపారు

## వారణాసికి బయలుదేరుదాం

ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

### నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాప్షన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380